## 6 గంటల పాటు వాద్రా విచారణ

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: మనీలాండరింగ్‌కు సంబంధించిన కేసులో ప్రముఖ వ్యాపారవేత్త, కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రాను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) మంగళవారం 6 గంటలకు పైగా విచారించింది. బుధవారం మరోసారి విచారణకు రావాలని కోరింది. 2008లో హర్యానాలో జరిగిన భూ ఒప్పందంపై ఈ మనీలాండరింగ్ కేసును ఇడి విచారణ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ కేసులో ఈ నెల 8న ఇడి వాద్రాకు సమన్లు జారీ చేసింది. వాద్రా వాటికి స్పందించకపోవడంతో తాజాగా మరోసారి మంగళవారం సమన్లు జారీ చేసింది. దీంతో ఢిల్లీలోని ఇడి కార్యాలయానికి మంగళవారం ఉదయం 11 గంటలకు వాద్రా చేరుకున్నారు. సాయంత్రం 6 గంటల వరకూ విచారణ సాగింది. విచారణ కోసం ఎపిజె అబ్దుల్ కలాం రోడ్డులోని ఇడి కార్యాలయానికి సుజన్ పార్క్‌లో ఉన్న తన నివాసం నుంచి వాద్రా కాలినడక వెళ్లారు. దాదాపు 2 కిలోమీటర్లు దూరం నడుచుకుంటూ వెళ్లారు.

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

## ఈ ఏడాది సాధారణం కంటే అధిక వర్షపాతం

న్యూఢిల్లీ : అమృత్ తెలంగాణ:దేశంలో ఈ ఏడాది రుతుపవన కాలంలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదవుతుందని భారత వాతావరణ విభాగం (ఐఎండి) అంచనా వేసింది. అలాగే ఈ కాలంలో ఎల్ నినో పరిస్థితులు ఏర్పడే అవకాశం లేదని పేర్కొంది. ఈ వివరాలను ఐఎండి చీఫ్ మృత్యుంజరు మోహపాత్ర న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. 'ఈ ఏడాది జూన్ నుంచి సెప్టెంబర్ వరకూ నాలుగు నెలల రుతుపవనాల కాలంలో భారతదేశంలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదుకానుంది. ఈ నాలుగు నెలల కాలంలో సగటును 87 సె.మీతో 105 శాతం వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది' అని మోహపాత్ర తెలిపారు. అలాగే, ఎల్ నినో పరిస్థితులు (సాధారణం కంటే తక్కువ వర్షపాతం) ఈసారి అభివృద్ధి చెందే అవకాశం లేదని చెప్పారు. దేశంలో వ్యవసాయ రంగానికి రుతుపవనాలు చాలా కీలకమైనవి అనే సంగతి తెలిసిందే. దేశంలో దాదాపు 42.3 శాతం జనాభా వ్యవసాయంపై ఆధాపడి జీవిస్తున్నది.

సంపుటి: 01 సంచిక : 192. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ బుధవారం.16.04.2025 పేజీలు:4, వెల:రూ.1.00

# వీకెండ్ రాజకీయాలు చేయొద్దు.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు క్లాస్ పీకిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేస్తున్న వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. తనకు మంత్రి పదవి రాకుండా జానా రెడ్డి అడ్డుకుంటున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రచ్చ చేస్తే.. పదేళ్లు పార్టీని కాపాడుకున్న మమ్మల్ని కాదని.. వేరే పార్టీలు తిరిగొచ్చిన వారికి పదవులు ఇస్తారా అని ప్రేమ్‌సాగర్ రావు పరోక్షంగా ప్రభుత్వానికే వార్నింగ్ ఇచ్చారు. ఇలా ఒక్కొక్కరుగా కాంగ్రెస్ ఎమ్మెల్యే బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేస్తుండటంపై సీఎం రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు క్లాస్ పీకారు. మంత్రి పదవులను అధిష్ఠానం చూసుకుంటుందని తెలిపారు. హైదరాబాద్ శివారు శంషాబాద్ నోవాటెల్‌లో కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యేలను హెచ్చరించారు. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ అని చెప్పారు. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్ అని స్పష్టం చేశారు. మంత్రివర్గ విస్తరణపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదని అన్నారు. మీరు మాట్లాడేదంతా రికార్డవుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎవరూ సోషల్‌మీడియా వాడటం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వంపై నెగిటివ్ ప్రచారం చేస్తుంటే.. ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పలువురు ఎమ్మెల్యేలు హైదరాబాద్‌కే పరిమితమవుతున్నారని అన్నారు. వీకెండ్ రాజకీయాలు చేయొద్దని సూచించారు.

# చరిత్రను తిరగరాయనున్న రజతోత్సవ సభ



సూర్యాపేట, అమృత్ తెలంగాణ:: వరంగల్ జిల్లా వేదికగా జరుగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ చరిత్రను తిరగరాయబోతుందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. నేడు అన్ని రంగాల నోట కేసీఆర్ మాటే వినిపిస్తున్నదని, పదేండ్ల ఆయన పాలనలో అందిన ఫలాలనే అంతా గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు. కేసీఆర్ నిజమైన సైనికులుగా ఊళ్లకు ఊళ్లను కలుపుకొని ఈ నెల 27న రజతోత్సవ సభకు లక్షలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు.

బహిరంగ సభ నేపథ్యంలో సూర్యాపేటలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో సూర్యాపేట నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ యాసంగి సీజన్ పూర్తి కావస్తున్నా ప్రభుత్వం ధాన్యం కొనుగోళు ఇంకా ప్రారంభించలేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో మొదటి మడి కోయడానికి ముందే మొదలుపెట్టి చివరి గింజ వరకూ కొనుగోలు చేశామని గుర్తుచేశారు. నాడు కొనుగోలు కేంద్రాలకు లారీ రాకపోతే తనకు ఫోన్లు వచ్చేవని, ఇప్పటి అధికార పార్టీ ప్రజాప్రతినిధులకు అలా ఫోన్లు చేసే వారు లేరు ఎత్తేవారు లేరని పేర్కొన్నారు. అందుకే ప్రతి రైతుకూ కేసీఆర్ గుర్తుకు వస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క శాఖ కూడా సరిగ్గా పని చేయడం లేదని విమర్శించారు. పని చేసే శాఖ ఎదైనా ఉందంటే అది పోలీస్ శాఖనేనని ఎద్దేవా చేశారు.

మరోవైపు ప్రశ్నించిన వారిని అరెస్టు చేయడం, రైతులు, నిరుద్యోగులు, యువతీయువకులపై అక్రమ కేసులు బనాయిస్తూ పోలీస్ శాఖనే కాంగ్రెస్‌ను బొంద పెట్టే పనిలో విజయవంతంగా పని చేస్తున్నదన్నారు. కాంగ్రెస్ సర్కారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన వాటిని కూడా కొనసాగించడం లేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనను ప్రజలు అర్థం చేసుకున్నారని, గులాబీ జెండానే తమబలమని తెలుసుకున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ రైతు బిడ్డ కాబట్టి పంట వేసింది మొదలు అమ్ముకునే వరకు రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చేశారని, నేడు రైతుబిడ్డలమంటూ చెప్పుకొంటున్న మంత్రులు రైతు భూములను గుంజుకోవడం తప్ప మరోకటి చేయడం లేదని దుయ్యబట్టారు.

వెనకటికి గ్రామాల్లో లత్కోర్ సాబ్ ఉండేవాడని, నేడు ఆయన లేని లోటును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీర్చిండని ప్రజలు గుర్తు చేసుకునే పరిస్థితికి రేవంత్‌రెడ్డి వచ్చాడని పేర్కొన్నారు. ప్రజలకు చెప్పే మాటలో అక్షరం తప్పున్నా కేసీఆర్‌కు కోపం వచ్చేదని, చేయగలిగిందే చెప్పాలి.. చెప్పింది చేయాలని చెప్పేవారని తెలిపారు. కాంగ్రెస్ సర్కారు తీరుతో విసుగెత్తిన ప్రజలు ఇంకా మూడున్నరేండ్లు వీళ్లే ఉంటారా? వీళ్లను భరించాలా.. కేసీఆర్‌కు చెప్పి ఏదైనా చేయడంటూ తమతో చెబుతున్నారని పేర్కొన్నారు.

ప్రజాస్వామ్య పద్ధతితో ప్రజల ద్వారా ఎన్నికైన ప్రభుత్వాన్ని ఆ ప్రజలే కూలగొట్టమంటున్నారంటే కాంగ్రెస్ పాలన ఎలా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. ప్రజల నుంచి తిరుగుబాటు వచ్చిన రోజు పోలీసులు కాదు.. మిలటరీ వచ్చి అడ్డుపడ్డా ఏ ప్రభుత్వమూ మనుగడ సాగిందని లేదని హెచ్చరించారు. ప్రజా చైతన్యానికి తగ్గట్టు నాయకత్వం తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్యయాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్టకిశోర్, మోరిశెట్టి శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు, జడ్పీటీసీలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# జీరో బిల్లులు హుళక్కి..



గ్రేటర్ హైదరాబాద్. ఏప్రిల్14.అమృత్ తెలంగాణ: కాటేదాన్ వాసికి ఏప్రిల్‌నెల బిల్లు వచ్చింది. గత నెలలో గృహజ్యోతికింద వచ్చిన బిల్లు ఈనెలలో ఆ పథకం వర్తించలేదు. ఈనెల 4న మీటర్ రీడర్ బిల్లు తీశారు. 29 రోజులకు 199 యూనిట్లు వాడినట్లు ఉండగా మరో రెండురోజులకు 213 యూనిట్లు యావరేజ్ గా వేశారు. రూ.1206 బిల్లు వచ్చింది. హబ్సిగూడకు చెందిన ఓ వ్యక్తికి గృహజ్యోతి బిల్లు వచ్చింది. 30 రోజులకు 196 యూనిట్లు వాడినట్లు ఉంది. ఇది మార్చి బిల్లు. ఆ నెలలో 31 రోజులకు సర్దుబాటు చేశారు. దీంతో సగటు నెల యూనిట్లు 203 అయ్యాయి. నగరంలోని దాదాపు అన్ని ప్రాంతాల్లో ఇదే పరిస్థితి కనిపిస్తోంది. గృహజ్యోతి పథకం కింద నెలకు 200 యూనిట్ల కరెంట్ ఉచితంగా ఇస్తామని చెప్పిన ప్రభుత్వం.. ఇప్పుడా పథకానికి నెమ్మదిగా వినియోగదారుల వాడకాన్ని చూపిస్తూ పథకం ప్రకారం లబ్ధిదారుల సంఖ్య తగ్గిస్తోంది.

గృహజ్యోతి పోయినట్లేనా..

గ్రేటర్ హైదరాబాద్‌లో గత సంవత్సరం నుంచి గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లులు మొదలయ్యాయి. ప్రస్తుతం 10,03286 మంది జీరో బిల్లు వాడుతున్నారని అధికారులు చెబుతున్నారు. వీరు ప్రతీనెలా 89.39 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగిస్తున్నారు.

ఇదంతా వేసవికి ముందు ముచ్చట. ఇప్పుడా లెక్క మారింది. విద్యుత్ వినియోగం వేసవి కారణంగా విపరీతంగా పెరిగింది. అయితే ఇదే వినియోగదారులు సుమారు 110 మిలియన్ యూనిట్ల వరకు విద్యుత్ వినియోగిస్తున్నట్లు అధికారులు లెక్క తేల్చారు. లోడ్ పెరిగిపోతున్నదని, భారం ఎక్కువ కావడంతో కరెంట్ కోతలు తప్పడం లేదని భావించిన ఉన్నతాధికారులు జీరో బిల్లులకు చెక్ పెడుతున్నారు. యావరేజ్ బిల్లుతో జీరో బిల్లు రాకుండా చేస్తున్నారు.

గృహజ్యోతి పథకంలో లేనివారికి కూడా ముందస్తు బిల్లు కొంత ఇబ్బందే అయినా వారిపై భారం వందల్లో ఉంటోంది. పథకం లబ్ధిపొందుతున్న వారికి జీరో బిల్లు బదులు వేలల్లో బిల్లులు రావడంతో ఆందోళన చెందుతున్నారు. ముందస్తుగా వచ్చి బిల్లులు తీయడమే కాకుండా తాము బిల్లు కట్టకపోతే కరెంట్ కట్‌చేస్తామంటూ బెదిరిస్తున్నారని లబ్ధిదారులు వాపోయారు.

యావరేజ్ బిల్లుతో పథకం కట్..

ప్రతీనెలా మీటర్ రీడర్ ఇంటింటికీ వచ్చి కరెంట్ బిల్లులు జారీ చేస్తుంటారు. ఈ క్రమంలో కొందరికి 29 రోజులకు, మరికొందరికీ 32 రోజులు ఇలా వెనకా ముందూ బిల్లింగ్ జారీ చేస్తున్నారు. ఆలస్యంగా తీయడం ద్వారా స్లాబ్ మారి బిల్లులు అధికంగా వస్తున్నాయి. దీంతో కొన్నేళ్ల కిందట కాల్చిన యూనిట్ల ఆధారంగా కాకుండా నెల సగటు యూనిట్ల ఆధారంగాశ్లాబును నిర్ణయించే పద్ధతిని ప్రవేశపెట్టారు. మీటర్ రీడర్లు ఒక్కోసారి ఒకటి, రెండురోజుల ముందే బిల్లులు ఇస్తుంటారు. ఉదాహరణకు మార్చిలో 29న అంటే రెండు రోజుల ముందుగానే నెల బిల్లింగ్ ఇచ్చారు. మిగతా రెండురోజులకు సగటు లెక్కన బిల్లు జారీ చేశారు. ఈ పద్ధతి గృహజ్యోతి లబ్ధిదారులకు అశనిపాతంలా మారింది. నిర్ణీత 200 యూనిట్లు దాటుతుండడంతో బిల్లు మోత మోగుతోంది.

# విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్ సర్కార్ : వేముల




మోర్తాడ్, ఏప్రిల్ 15:అమృత్ తెలంగాణ: కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నెరవేర్చడంలో ఘోర వైఫల్యం చెంది, ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోయిందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పాలన తీరుపై విసుగు చెందిన ప్రజల్లో మళ్లీ కేసీఆర్ రావాలన్న ఆకాంక్ష బలంగా ఏర్పడిందని, దీంతో ఇప్పుడు అందరూ బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో మెండోరా మండలంలోని పలు గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు మంగళవారం వేముల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కమ్మర్‌పల్లిలో వాల్‌రైటింగ్‌ను ప్రారంభించారు.

# నేషనల్ హెరాల్డ్ కేసు.. సోనియా, రాహుల్ గాంధీలపై ఈడీ చార్జిషీట్..!



గ్రేటర్ హైదరాబాద్. అమృత్ తెలంగాణ: నేషనల్ హెరాల్డ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసింది. కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్లను ప్రస్తావించింది. అలాగే, సీనియర్ కాంగ్రెస్ నేత శామ్ పిట్రోడా, సుమన్ దూబేతో సహా అనేక మంది పేర్లను పేర్కొంది. ఈ వ్యవహారంపై ఈ నెల 25న ప్రత్యేక కోర్టు విచారణ నిర్వహించనున్నట్లు సమాచారం. కాంగ్రెస్ అగ్రనేతలైన సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఈడీ ఛార్జిషీట్ దాఖలు చేయడం ఇదే తొలిసారి. కాగా, హర్యానాలో జరిగిన రియల్ ఎస్టేట్ ఒప్పందంతో ముడిపడి ఉన్న మనీలాండరింగ్ ఆరోపణలపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ భర్త, వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాను ఈడీ ప్రశ్నించిన కొన్ని గంటల్లోనే చార్జిషీట్ దాఖలు చేయడం గమనార్హం. ఇదిలా ఉండగా.. నేషనల్ హెరాల్డ్ పేపర్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీని ఈడీ గతంలో విచారించింది. విదేశీ నిధులతో నేషనల్ హెరాల్డ్ పత్రికను నడిపారన్న ఫిర్యాదు మేరకు ఈడీ, సీబీఐ దర్యాప్తు చేపట్టాయి. అయితే, సీబీఐ విచారణ అర్ధాంతరంగానే నిలిచిపోగా.. ఈడీ దర్యాప్తు మాత్రం కొనసాగుతూ వస్తున్నది. ఇటీవల ఈ కేసులో 2023, నవంబర్‌లో జప్తు చేసిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ కి చెందిన రూ.661 కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనానికి చర్యలు ప్రారంభించి.. నోటీసులు జారీ చేసింది. ఈడీ ఇప్పటి వరకు అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్, యంగ్ ఇండియాకు చెందిన దాదాపు రూ.751.9కోట్ల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకుంది. ఆయా ఆస్తుల్లో అద్దెకు ఉంటున్న వారు తమకే ఆ మొత్తాన్ని చెల్లించాలని సూచించింది. అక్రమ చలామణి నిరోధక చట్టంలోని సెక్షన్ (8) నిబంధన 5(1) ప్రకారం జప్తు చేసిన ఆస్తులను స్వాధీనం చేసుకునే ప్రక్రియ చేపట్టినట్లు చెప్పింది. నేషనల్ హెరాల్డ్ వార్తాపత్రికను 1938లో మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ స్థాపించారు. దీన్ని అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ అంటే ఏజేఎల్ ప్రచురించింది. 2008లో ఆర్థిక సంక్షోభం తర్వాత ఈ వార్తాపత్రిక మూసివేశారు. అయితే, ఇక్కడే ఈ వివాదం ప్రారంభమైంది. దీని తర్వాత 2010లో, యంగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీ ఏర్పడింది. దీంట్లో దీనిలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ 38-38శాతం వాటాను కలిగిఉన్నారు. ఈ కేసులో బీజేపీ నేత సుబ్రహ్మణ్యస్వామి 2012లో వైఐఎల్ రూ. 2వేలకోట్లకుపైగా విలువైన ఏజేఎల్ ఆస్తులను కేవలం రూ. 50లక్షలకు కోనుగోలు చేసిందని.. ఇది మోసమని ఆరోపించారు. ఇక ఈడీ చార్జిషీట్‌పై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మరికొందరు నేతలపై చార్జిషీట్ దాఖలు చేయడం అనేది ప్రధానమంత్రి, హెూంమంత్రి ప్రతీకార రాజకీయాలకు పాల్పడడం, బెదిరింపులకు ప్రత్నించడమే తప్ప మరొకటి కాదన్నారు. భారత జాతీయ కాంగ్రెస్.. దాని నాయకత్వం మౌనంగా ఉండదు.. సత్యమేవ జయతే! అంటూ ట్వీట్ చేశారు.

# అంబేద్కర్ వల్లే మహిళలకు విశిష్టాధికారాలు



హైదరాబాద్, ఏప్రిల్ 15 అమృత్ తెలంగాణ: దేశంలో మహిళలకు విశిష్టాధికారాలు, హకులు, రాజకీయాల్లో వాటాకు రాజ్యంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పునాదులు వేశారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతెలిపారు. బాల్యవివాహాలు, వరకట్న నిషేధం, మ హిళలకు ఓటుహకు, విడాకులు, మహిళలకు ఆస్తిలో వాటా వంటి చట్టాలు అంబేదర్ హిందూ కోడ్ బిల్లు ద్వారానే ఆచరణలోకి వచ్చాయని గుర్తుచేశారు. హైదరాబాద్ తాజ్ డెకన్‌లో మంగళవారం జరిగిన స్త్రీ సమ్మిట్‌లో ఆయన మాట్లాడా రు. స్థానిక సంస్థల్లో 33శాతం మహిళలకు రిజర్వేషన్లను మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ అమలు చేశారని తెలిపారు. దీంతో ఎన్నికలు, పరిపాలనా రంగంలోకి మహిళలు ఎక్కువ సంఖ్యలో రాగలిగారని చెప్పారు. మహిళా సాధికారతే లక్ష్యంగా తమ ప్రజాప్రభుత్వం ముందుకు సాగుతున్నదని పేర్కొన్నారు. వచ్చే నాలుగేండ్లలో ప్రతి ఏటా 20వేల కోట్ల వడ్డీలేని రుణాలు మ హిళలకు అందజేస్తామని చెప్పారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు నూతన గ్రీన్‌పవర్ పాలసీలో మహిళలకు భాగస్వామ్యం కల్పించనున్నట్టు వివరించారు. విద్యుత్తు శాఖ, ప్రభుత్వంలోని ఇతర శా ఖలు కలిసి స్వయం సహాయక సంఘాల మహిళలతో వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుదుత్పత్తికి ఒప్పందం చేసుకున్నట్టు వెల్లడించారు.

పకడ్బందీగా సంక్షేమం, అభివృద్ధి

రాష్ట్రంలో పకడ్బందీగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రూ. 21వేల కోట్లతో రైతు రుణమాఫీ, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ సూళ్లు, 56 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, 8వేల కోట్లతో రాజీవ్ యువవికాసం, సన్న ధాన్యానికి రూ. 500 బో నస్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. ఇదంతా ఒక ఎత్తయి తే.. ఎస్సీ వర్గీకరణ, బీసీ కుల గణన పకడ్బందీగా పూర్తిచేశామని పేర్కొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి,



నిర్మల్ జిల్లా కుంటాల ఏప్రిల్ 15 అమృత తెలంగాణ కుంటాల మండలంలోని లింబా కే గ్రామానికి చెందిన సూర్యవంశి గంగాధర్ పటేల్, మొక్కజొన్న పంట విద్యుత్ షాక్ తో పూర్తిగా దగ్ధమైన విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు జి విఠల్ రెడ్డి, సోమవారం వెళ్లి వారిని కలిసి విద్యుత్ షాక్ కు గల కారణాలను అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ విషయాన్ని మన నిర్మల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క దృష్టికి తీసుకు వెళ్తానని చెప్పడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ జిల్లా జడ్పీ చైర్మన్,మాజీ జడ్పిటిసిలు, పిఎసిఎస్ చైర్మన్లు, మాజీ పిఎస్ చైర్మన్లు, మాజీ ఆత్మ చైర్మన్లు,పిఎసిఎస్ డైరెక్టర్లు ఏఎంసీ డైరెక్టర్లు మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు మాజీ ఏఎంసీ డైరెక్టర్లు మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## మాజీ శాసనసభ్యులు జీ విట్టల్ రెడ్డి,ని కలిసిన కుంటాల మండల రైతులు




నిర్మల్ జిల్లా కుంటాల ఏప్రిల్ 15 అమృత్ తెలంగాణ కుంటాల మండల కేంద్రంలో జొన్నల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని మన గౌరవ ముథోల్ మాజీ ఎమ్మెల్యే జి విఠల్ రెడ్డి,కి వినతి పత్రం అందజేయడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ విషయం ప్రభుత్వం దృష్టిలో ఉందని తొందరలోనే జొన్నల కేంద్రం ఏర్పాటు చేస్తారని చెప్పారు. రైతులు, మాజీ జిల్లా పరిషత్ జడ్పీ వైస్ చైర్మన్ మాజీ జెడ్పిటిసిలు పిఎసిఎస్ చైర్మన్ మాజీ పిఎస్పిఎస్ చైర్మన్లు , పిఎసిఎస్ డైరెక్టర్లు ఎఎంసి డైరెక్టర్లు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, మండల కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు ఉన్నారు.

# పొంచి ఉన్న ప్రమాదం...

### పంట పొలాల్లో నేలపై వేలాడుతున్న విద్యుత్ వైర్లు...
### భయభ్రాంతులకు గురవుతూన రైతులు...
### వెంటనే సమస్యను విద్యుత్ శాఖ అధికారులు పరిష్కరించాలని రైతుల వేడుకలు....



పంట పొలాల్లో కిందికి వేలాడుతున్న విద్యుత్ వైర్లను చూపుతున్న రైతు మగ్గిడి అశోక్, అర్లీ,కే



విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం ఈ దృశ్యం

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఏప్రిల్ 15 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని అర్లీ,కే గ్రామ శివారులో గల పంట పొలాల్లో విద్యుత్ వైర్లు కిందికి వేలాడుతుండడంతో రైతులు తమ పంట పొలాల్లో వరి కోతకు రావడంతో పంటను కొయ్యాలంటే ట్రాక్టర్ హార్వెస్టర్ తో పనులు చేసుకోవాలి కానీ విద్యుత్ వైర్లు నేలకు వేలాడుతుండడంతో పంట కొయ్యాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు రాత్రి పగలనక రైతులు పంట పొలాలకు వెళ్లి పనులు చేస్తూ ఉంటారు ఆ సమయంలో ఆదమరుస్తే ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయపడుతున్నారు ప్రాణాన్ని పణంగా పెట్టి పంట చేన్లో పనులు చేయాల్సిన కర్మ ఏర్పడిందని మా యొక్క రైతుల సమస్యపై విద్యుత్ శాఖ అధికారులు స్పందించి వెంటనే నేలకు వేలాడుతున్న విద్యుత్ వైర్లను సరిచేసి మా యొక్క రైతుల సమస్యను పరిష్కరించాలని అర్లీ,కే రైతులు కోరుతున్నారు

# వారం రోజుల్లో గ్రామాల్లో రోడ్ల పనులు ప్రారంభం అవ్వాలి

### తాగునీటి సమస్య ను వెనువెంటనే పరిష్కరించాలి
### రెవెన్యూ, ఉపాధిహామీ, ఆర్. డబ్ల్యూ. ఎస్. అధికారుల సమక్షలో ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్



సమస్యలపై మండల అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామారావు పటేల్,



ఎమ్మెల్యే సమావేశానికి హాజరైన అధికారులు

నిర్మల్ జిల్లా ముధోల్ ఏప్రిల్ 15 అమృత్ తెలంగాణ ముధోల్ నియోజకవర్గం లో వేసవికాలం దృష్ట్యా గ్రామాల్లో తాగునీటికి ఇక్కడ ఇబ్బందులు రావద్దని, ఈ విషయంలో అధికారులు సీరియస్ గా దృష్టి సారించి ప్రజలకు నీటిని అందించాల్సిన బాధ్యత ఉందని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. మంగళవారం ముధోల్ నియోజకవర్గం కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూఎస్, రెవిన్యూ, పంచాయతీ రాజ్, ఉపాధి హామీ జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశాన్ని చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల్లోకి వెళితే ఎక్కడైనా తాగునీటి సమస్య గురించి ప్రజలు ఎక్కువగా చెబుతున్నారన్నారు. రోజుల తరబడి సమస్యలు పరిష్కరించకపోతే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నియోజకవర్గంలో చేపట్టిన మిషన్ భగీరథ పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయని వీటివల్ల ప్రజానీకానికి సమస్య ఉత్పన్నమవుతుందన్నారు. అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలని లేనిపక్షంలో బోరు బావులు వేసి తాగునీటినిచ్చే ఏర్పాట్లు చేయాలన్నారు. ఇప్పటివరకు పలు గ్రామాల్లో ఎంపీ లాండ్స్ నిధులతో బోరు బావులు వేయించడం మోటర్లు ఇవ్వడం జరిగిందన్నారు. సమస్యను పరిష్కరించకపోతే నేరుగా సెక్రటేరియట్ కు ఫోన్ చేస్తానని లేనిపక్షంలో ముఖ్యమంత్రిని కలిసి సమస్యను విన్నవిస్తానన్నారు.

గ్రామీణ రోడ్ల పనులు సత్వరమే ప్రారంభించండి

గ్రామీణ ప్రాంతాల్లో పంట పొలాలకు వెళ్లే రోడ్డు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఉపాధి హామీ పథకం కింద తక్షణమే పొనాది రోడ్ల పనులు ప్రారంభించాలన్నారు. కోట్లాది రూపాయల నిధులు ఉపాధి హామీలో వస్తున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్య వైఖరి మూలంగా పనులు జరగడం లేదన్నారు. అధికారులు సిబ్బంది గ్రామాలకు వెళ్లాలని, రోడ్ల పనులకు ఎవరైనా అడ్డుపడితే తక్షణమే రెవెన్యూ అధికారుల సహకారం తీసుకోవాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి జిల్లా అధికారులతో పాటు, ఆర్ డి ఓ, తహ సిల్దారులు,ఎంపీడీవోలు, ఉపాధి హామీ ఏపీవోలు, టి ఏ లు, ఐకెపి అధికారులు రావడంతో క్యాంపు కార్యాలయం అధికార గణంతో కళ కళ లాడింది. కార్యక్రమంలో ఆర్. డి. ఓ. కోమల్ రెడ్డి, డీపీఓ శ్రీనివాస్, ఇ. ఇ. లు సందీప్, రాఘవేంద్ర రాజు, తదితరులు ఉన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ..... చేసిన ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి విఠల్ రెడ్డి,

నిర్మల్ జిల్లా కుంటాల ఏప్రిల్ 15 అమృత్ తెలంగాణ కుంటాల మండలంలోని మరియు నర్సాపూర్ మండలంలోని వలు గ్రామాల లబ్ధిదారులకు 17 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు సుమారు 6లక్షల 50 వేయిల రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను ఇవ్వడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గానికి సంబంధించి సుమారు 70 వరకు సీఎం సహాయనిధి చెక్కులు రావడం జరిగిందని వాటి యొక్క మొత్తం విలువ 23 లక్షల రూపాయలు ఉంటుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజ ప్రభుత్వమని రైతులందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న రైతుబంధు మరియు రుణమఫీ కూడా తొందరలోనే ఆ ప్రక్రియ కూడా పూర్తి చేస్తుందని చెప్పారు. రాష్ట ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు మరియు గృహ జ్యోతి పథకం మరియు సంవత్సరంలోనే రైతుల ఖాతాల్లో 21 వేల కోట్లు రుణమాఫీని చేశామని ఇంకా మిగతాది కూడా చేస్తామని




సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

చెప్పారు. చెక్కులు మంజూరు చేసి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి మరియు మన నిర్మల్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, మాజీ జడ్పీటీసీ లు పిఏసిఎస్ చైర్మన్ లు మరియు మాజీ పిఎసి స్ చైర్మన్లు, ఏఎంసీ డైరెక్టర్లు మరియు మాజీ ఏఎంసీ డైరెక్టర్లు పిఏసిఎస్ డైరెక్టర్లు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు లబ్ధిదారులు కార్యకర్తలు ఉన్నారు.

# ప్రభుత్వ మద్దతు ధర తో రైతుల దగ్గర నుంచి జొన్నల కొనుగోలుకు సన్నాహక సమావేశం మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా అనుబంధ శాఖల సమన్వయ సమావేశం నిర్వహించారు.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఈ సందర్భంగా ప్రభుత్వ మద్దతు ధర రూ.3771/- క్వింటలో తో జొన్న ల సేకరణ, కొనుగోలు లో ప్రాథమిక వ్యవసాయ సంఘాలు, మార్క్ ఫెడ్, పర్యవేక్షణ అధికారులు జిల్లా మార్కెటింగ్, వ్యవసాయ, సహకార అధికారులు మార్కెట్ కమిటీ సెక్రెటరీ రాష్ట్ర కేంద్ర గిడ్డంగి సంస్థ వారి ఎదుర్కుంటున్న సమస్యలు వాటి పరిష్కారం పై చర్చించడం జరిగింది. పదమూడు (13) కొనుగోలు కేంద్రాలు ఆదిలాబాద్, జైనథ్, బేల, తాంసీ, ఇచ్చోడ, నేరడిగొండ, బోథ్, ధన్నూర్, సిరికొండ, ఇంద్రవెల్లి, షాంపూర్, హస్నాపూర్, నార్నూర్ గుర్తించి రెండు (2) కొనుగోలు కేంద్రాలు అవి బోథ్ ధన్నూర్ ప్రారంభించడము జరిగింది . జొన్నల కొనుగోలు ఎకరానికి 8.65 క్వింటళ్ళు పరిమితి తో ఆదేశాలు రావడము జరిగిందని దానికి జిల్లా కలెక్టర్ ద్వారా జిల్లా సగటు ప్రకారము ప్రభుత్వానికి 15.00 క్వింటళ్ళు ఏకరానికి జొన్న ల కొనుగోలుకు ఆదేశాలు ప్రకారము కొనుగోలు ప్రభుత్వానికి నివేదిక పంపడము జరిగిందని అని జిల్లా మేనేజర్ మార్క్ ఫెడ్ కలెక్టర్ కు తెలిపారు.

సత్వరమే షెడ్ లు లేని మార్కెట్ యార్డ్ లలో అవసరమైన మౌలిక వసతుల కల్పించాలి.

జిల్లా లోని వ్యాపారస్తులు కొనుగోలు చేసిన రైతులకు పక్క బిల్ ఇవ్వాలని దానిని రిజిస్టర్ లో అమ్ముతున్న వివరాలను పొందు పర్చాలని దాని వివరాలు మార్కెటింగ్ శాఖ కి ఎప్పటికప్పుడు సమర్పించాలని సూచించడము జరిగింది.

సబ్ కలెక్టర్, ఉట్నూర్ రెవెన్యూ డివిజన్, ఆదిలాబాద్ అధికారులు జిల్లా బార్డర్ చెక్ పోస్ట్ లు మార్కెటింగ్ శాఖ, రెవెన్యూ శాఖ , పోలీసు శాఖ ద్వారా విజిలెన్స్ టీమ్ ఏర్పాటు చేసి సరిహద్దు రాష్ట్ర ల నుంచి అక్రమంగా జొన్న సరుకు రాకుండా అరికట్టాలని కలెక్టర్ సూచించదం జరిగింది.

జొన్న ల కొనుగోలు లో రైతులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా సమన్వయముగా




అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసి కొనుగోలు చేపట్టాలని జిల్లాలోని ప్రతి జొన్న రైతుకు మద్దతు ధర పొందే విదముగా చర్యలు తీస్కోవాలని సూచించడము జరిగింది.

ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ), సబ్ కలెక్టర్, ఉట్నూర్, ఏ.యెస్.పి. ఆదిలాబాద్, ఆర్.డి.ఓ. ఆదిలాబాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి , జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి , జిల్లా డిఎం మార్క్ ఫెడ్ అధికారి , మండల వ్యవసాయ అధికారులు, సెక్రెటరీ పి.ఏ.సి.ఎస్. అధికారులు, సెక్రెటరీ మార్కెట్ కమిటీ, అధికారులు రాష్ట్ర, కేంద్ర గిడ్డంగి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదాలపై అవగాహన సదస్సు.... ఆర్టీసీ సిబ్బందికి అవగాహన కల్పించిన ఫైర్ ఆఫీసర్ రవి,



అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన సదస్సు



అగ్నిమాపక పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

నిర్మల్ జిల్లా భైంసా ఏప్రిల్ 15 అమృత్ తెలంగాణ భైంసా బస్టాండ్ యందు అగ్ని ప్రమాదాలపై అగ్నిమాపక అధికారి రవి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడంతోపాటు నీటి ద్వారా విన్యాసము చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి ఆర్టీసీ సిబ్బంది అందరూ పాల్గొన్నారు అగ్నిమాపక పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు

# రైతుల పాలిట శాపంగా రేవంత్ సర్కారు

పెనుబల్లి, ఏప్రిల్ 15: అమృత్ తెలంగాణ:రాష్ట్రంలోని రేవంత్ సర్కారు.. రైతుల పాలిట శాపంగా మారిందని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య విమర్శించారు. ఎన్నికల హామీలు అమలు చేయకపోగా.. రైతులకూ గుదిబండలా దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నదాతలు ఆరుగాలం శ్రమించి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెస్తే.. అక్కడ ప్రభుత్వం సరైన సౌకర్యాలు ఏర్పాటుచేకపోవడంతో ఆ ధాన్యమంతా వర్షపు నీటిపాలైందని ఆందోళన వ్యక్తం చేశారు. పంటను అమ్ముకునే సమయంలో అన్నదాతలు అల్లకల్లోలమయ్యారని ఆవేదనచెందారు. ఇంత జరిగినా కొనుగోలు కేంద్రాల వైపు, అక్కడి కర్షకుల పైపు కాంగ్రెస్ ప్రభుత్వం కన్నెత్తి కూడా చూడలేదని దుయ్యబట్టారు. అకాల వర్షం కారణంగా ధాన్యం నీటిపాలైన కల్లూరు మండలం పుల్లయ్యబంజరలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, అక్కడ తడిసి ముద్దయిన ధాన్యాన్ని సండ్ర వెంకటవీరయ్య మంగళవారం పరిశీలించారు. అక్కడి రైతులతో మాట్లాడారు. వారి సమస్యలు విన్న అనంతరం అక్కడే ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉండాలని డిమాండ్ చేశారు. 20 రోజులుగా ఆలస్యంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేయడం వల్ల కొనుగోలు కేంద్రంలోనే లక్ష బస్తాలు నిలిచిపోయాయని అన్నారు. కేంద్రాలను త్వరగా ఏర్పాటుచేసి వెంటనే కొనుగోళ్లు చేపట్టి.. తక్షణమే మిల్లులకు ఎగుమతి చేసి ఉంటే కల్లాల్లోని ధాన్యం తడిసేది కాదని అన్నారు. కోసిన ధాన్యం పొలాల్లో కొట్టుకుపోయేది కూడా కాదని అన్నారు. ఒక్క పుల్లయ్యబంజరలోనే లక్ష బస్తాలు నిల్వ ఉన్నప్పటికీ కనీసం ప్రభుత్వం ఈ కొనుగోలు కేంద్రం వైపు కన్నెత్తి కూడాచూడకపోవడం ఏమిటని ప్రశ్నించారు.

# రజతోత్సవ వేడుకకు ఆటోడ్రైవర్ల విరాళం అందజేత

గోదావరిఖని, ఏప్రిల్ 15:అమృత్ తెలంగాణ: బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పెద్దపల్లి జిల్లా రామగుండం కార్పొరేషన్ ఆటో యూనియన్ పరిధి వివిధ అడ్డాల నాయకులు, సభ్యులు రూ.50వేల విరాళాన్ని ప్రకటించారు. మంగళవారం గోదావరిఖని పట్టణంలో రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్కు నగదును అందజేశారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ తెలంగాణ తొలి సీఎంగా కేసీఆర్ రాష్ట్రంలోని ఆటోడ్రైవర్లను కడుపులోకి పెట్టుకోని కాపాడారని, అండగా నిలిచారని కొనియాడారు. కాంగ్రెస్ పాలనలో ఆటోవాలాల పరిస్థితి ఆగమైందని, బతుకులు రోడ్డున పడ్డాయన్నారు.



తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలనను కోరుకుంటున్నట్లు తెలిపారు. ఇక్కడ నాయకులు నీలారపు రవి, రేణిగుంట్ల సురేశ్, ఆయుధాల సదానందం, పసుపుల విజయ్కుమార్, మాతంగి సురేశ్, కనుకుంట్ల రాజేందర్, నారమళ్ల అనిల్, నేతగాని శ్రీనివాస్, అన్నారపు నరేందర్, రాచర్ల రవీందర్ ఉన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే మానసిన ప్రశాంతత:ఆత్రం సుగుణక్క





అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ : ఉట్నూర్: ఉట్నూర్ మండలంలోని వడ్గల్ పూర్ (కె) గ్రామంలోని హనుమాన్ ఆలయంలో గత ఐదు రోజుల పాటు కొనసాగుతున్న సప్త ముగింపు కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క హాజరయ్యారు. హనుమాన్ ఆలయంలో భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి, అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సుగుణక్క మాట్లాడారు.ఆధ్యాత్మిక చింతనతోనే మానసిన ప్రశాంతత నెలకొంటుందని ఆధ్యాత్మిక పూజా కార్యక్రమాలు మన సంప్రదాయాల గొప్పతనాన్ని గుర్తుచేస్తాయన్నారు.గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విశాల్,సంతోష్ వినోద్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాసూరి శంకర్‌కు సింగరేణి కార్మికుల నివాళి



రామవరం, ఏప్రిల్ 15 : అమృత్ తెలంగాణ:టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ మెంబర్, కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘ అధ్యక్షుడు రాసూరి శంకర్ సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంగతి తెలిసిందే. శంకర్ మృతితో కార్మిక లోకం శోకసముద్రంలో మునిగింది. ఆయన మృతికి సంతాపంగా కొత్తగూడెం ఏరియా కాంట్రాక్ట్ కార్మికులు స్వచ్ఛందంగా విధులకు గైర్హాజరై నల్ల బ్యాడ్జీలు ధరించి సంతాపం ప్రకటించారు. కొత్తగూడెం కార్పొరేటర్, ఇల్లందు మణుగూరు ఏరియాకు చెందిన కాంట్రాక్ట్ కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి మౌనం పాటించారు. రాసూరి మరణ వార్త తెలిసిన సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని సింగరేణి ఉద్యోగులు పి వి కే 5 ఇంక్లైన్, ఆర్ సి హెచ్ పి, ఏరియా వర్క్ షాప్ వివిధ డిపార్ట్‌మెంట్‌లు ఆయనకు సంతాప సూచికంగా మౌనం పాటించాయి.

## అంబేద్కర్ సాక్షిగా దళితులపై దౌర్జన్యం

లింగంపేట, ఏప్రిల్14: అమృత్ తెలంగాణ:భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా, ఆ మహానుభావుడి చెంతనే పోలీసులు దళితులపై దౌర్జన్యానికి దిగారు. ఫ్లెక్సీ తొలగించడాన్ని నిరసిస్తూ ఆందోళన చేపట్టిన వారిపై క్రూరత్వం ప్రదర్శించారు. దుస్తులు ఊడిపోతున్నా పట్టించుకోకుండా, అర్ధనగ్నంగా ఉన్న వారిని వాహనాల్లో పడేసి అక్కడి నుంచి తరలించారు. సోమవారం లింగంపేట మండల కేంద్రంలో అంబేద్కర్ సాక్షిగా జరిగిన ఈ ఉదంతం ఉమ్మడి జిల్లాలో తీవ్ర చర్చనీయాంశమైంది.

## విద్యుత్ ప్రమాదంతో మొక్కజొన్న పంట దగ్ధం

### బాధిత రైతుకు భరోసా ఇచ్చి, పంట పొలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే





కాలిపోయిన పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

నిర్మల్ జిల్లా బైంసా ఏప్రిల్ 15 అమృత్ తెలంగాణ బైంసా మండలంలోని మహాగాం గ్రామంలో కారాగారి సాయినాథ్ అనే రైతుకు చెందిన రెండు ఎకరాల మొక్క జొన్న పంట విద్యుత్ తీగల వల్ల అగ్నికి అహుతి అయింది. దీంతో బాధిత రైతుకు లక్ష రూపాయల వరకు నష్టం జరిగింది. ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మహాగాం గ్రామానికి చేరుకుని పంట నష్టాన్ని పరిశీలించారు. ప్రమాదం జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. రైతుకు ప్రభుత్వం ద్వారా ఆదుకునేందుకు


చర్యలు చేపడతామన్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ సర్పంచ్ లు అప్పాల రాకేష్, చిన్నన్న, తో నాయకులు భీమినేని శంకర్ తదితరులు ఉన్నారు..

## జిల్లా వ్యాప్తంగా వారంలో ఒకరోజు కేజీబీవీ లో మహిళ పోలీసులు నిర్వహిస్తున్న "పోలీస్ అక్క" కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్.





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : నిర్మల్ జిల్లా లోని 18 పాఠశాలలకు 18 మంది మహిళా కానిస్టేబుల్ లను పర్య వేక్షణ అధికారులుగా నియమించి ఒక్కో పాఠశాలలను ఒక్కో మహిళ కానిస్టేబుల్ నీ నియమించి వారంలో ఒక రోజు అట్టి స్కూల్ పిల్లలతో గడపాలని చేపట్టిన ప్రోగ్రాం మీద ఈ రోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ ఆన్లైన్ లో అందరితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ వారి వద్ద నుండి సమాచారాన్ని సేకరించి తదుపరి దిశానిర్దేశం చేశారు. స్కూల్ లో విద్యా ర్థిని లతో కలసి ఉండి మరియు రాత్రి వారితో బస చేయటం వల్ల వారికి దగ్గరవుతారు తద్వారా వారి సాధక బాధకాలు పంచుకోవచ్చు. తల్లి దండ్రులకు దూరంగా ఉంటూ ఉంటారు కాబట్టి విద్యార్థిని లకు ఎన్నో సమస్యలు ఉంటాయి , వాటిని వినటం వల్లనే సగం బారం తగ్గుతుందని తెలియజేసారు. వారిని మానసికంగా ఉత్తేజపరచాలని తదుపరి చదువుల నిమిత్తం సలహాలు ఇవ్వాలని తెలిపారు. భవిష్యత్తు లో మంచి ఉద్యోగం సంపాదించాలంటే ఎలా చదవాలి అనేది వారికి ఇప్పటి నుండే అలవాటు చేయాలన్నారు. ఉదయమే మానసిక ఉల్లాసం కోసం, శారీరకంగా ఉత్తేజం కోసం




యోగా కూడా చేయించాలన్నారు. గత కొన్ని వారాలుగా ఈ ప్రోగ్రాం లో చురుగ్గా పనిచేస్తున్న వారిని ప్రశంసించారు. ఈ మీటింగ్ లో అవినాష్ కుమార్ ఐపిఎస్, రాజేష్ మీన ఐపిఎస్, ఇన్స్పెక్టర్లు అజయ్, నైలు, గోపినాథ్, మల్లేష్, కృష్ణ పాల్గొన్నారు.

## భూ భారతి ఆర్ ఓ ఆర్ చట్టం , ఇందిరమ్మ ఇళ్లు, త్రాగునీరు మూడు అంశాల పై జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐటిడిఏ పిఓ ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి లతో కలిసి సంబంధిత అధికారులు, తహసీల్దార్లు తో మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు.



భూ భారతి ఆర్ ఓ ఆర్ చట్టం , ఇందిరమ్మ ఇళ్లు, త్రాగునీరు మూడు అంశాల పై జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐటిడిఏ పిఓ ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి లతో కలిసి సంబంధిత అధికారులు, తహసీల్దార్లు తో మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ఈ సందర్భంగా భూ భారతి చట్టం అమలు పై అధికారులకు క్లుప్తంగా వివరించి ఈ నెల 17 వ తేదీ నుంచి 30 వ తేదీ వరకు అన్ని మండలాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జిల్లా లో ఇందిరమ్మ ఇండ్ల పథకం లో బాగంగా 948 గృహాలకు మార్కింగ్ చేయగా ,అందులో 100 మంది లబ్ది దారులు బెస్మెంట్ నిర్మాణం చేసుకోవడం జరిగిందని తెలిపారు. మొత్తం ఇల్లు 2,148 . అనంతరం త్రాగునీటి సమస్యల పై సమీక్షించారు ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ యువరాజ్, సీఈఓ, హౌసింగ్ పీడీ, తహసీల్దార్లు, సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

## సిరులు కురిపించే కొర్రమీను..

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 15 అమృత్ తెలంగాణ: చేపల పెంపకంతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, సిరులు కురిపించే కొర్రమీను పెంపకంతో లాభాలు గడించాలని కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. జిల్లాలోని మహిళా సమాఖ్య సభ్యులు, వ్యవసాయ శాఖ ఏపీఎంలకు కొర్రమీను చేపల పెంపకంపై కొత్తగూడెం క్లబ్‌లో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయానికి ప్రకృతి సహకరిస్తేనే అధిక దిగుబడులు పొందవచ్చని, కానీ.. చేపల పెంపకంపై మహిళలు దృష్టి సారిస్తే మరిన్ని లాభాలు పొందవచ్చన్నారు. మార్కెట్‌లో కొర్రమీనుకు ఎక్కువగా డిమాండ్ ఉందని, వీటికి బురదలోనూ ఎక్కువ కాలం బతికే తత్వం ఉంటుందన్నారు. కొర్రమీను చేపల పెంపకం కోసం ఎక్కువ ప్రదేశం కూడా అవసరం లేదని, పావుగుంట ప్రదేశంలో వాటర్ ట్యాంకు, ఫాంపాండ్ నిర్మాణం, చేపల పెంపకానికి అవసరమైన దాణా వంటివి తయారు చేసుకోవచ్చన్నారు. ఒక్కో చేప పిల్ల ఖరీదు రూ.15 కాగా.. వెయ్యి చేపపిల్లల పెంపకం చేపడితే.. అందులో 100 చేప పిల్లలు చనిపోయినా.. 900 చేప పిల్లలు చేతికొస్తాయని తెలిపారు. మార్కెట్‌లో కిలోకు రూ.300 చొప్పున అమ్మినా.. రూ.2.70 లక్షలు కేవలం ఏడు నెలల్లోనే రాబట్టుకోవచ్చన్నారు. అనంతరం జిల్లాలో ప్రయోగాత్మకంగా అశ్వాపురం, సుజాతనగర్‌లో కొర్రమీను చేపల పెంపకంలో విజయం సాధించిన రైతులు దుర్గాప్రసాద్, జంపన్నలు వారి అనుభవాలను పంచుకున్నారు. సదస్సులో అదనపు కలెక్టర్ విద్యాచందన, డీఏవో బాబురావు, ఎల్డీఎం రాంరెడ్డి, పరిశ్రమల శాఖ మేనేజర్ తిరుపతయ్య, మత్స్యశాఖ ఏడీ ఇంతియాజ్ ఖాన్, ఆక్వా కనెట్స్ సంస్థ ప్రతినిధులు, మహిళా సమాఖ్య సభ్యులు, ఏపీఎంలు పాల్గొన్నారు.

## పెళ్లికి హాజరైన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ: ఆదిలాబాద్ పట్టణంలోని అర్ఫా గార్డెన్ లో జరిగిన మాజీ కౌన్సిలర్ మహమ్మద్ ముర్తుజా కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి వారి వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుడిపెల్లి నగేష్, సమీ ఉల్లాఖాన్, రహీం ఖాన్, అఫ్సర్, అలీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## అదిలాబాద్ జిల్లా కోర్టులో నూతన పిపి కి అభినందనలు తెలిపిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన అడ్వకేట్ ఎం.ఏ. రహీం సాహెబ్ వారి కార్యాలయంలో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలతో కలిసి వారికీ పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. న్యాయం, సమాజ సేవ పట్ల రహీం సాహెబ్ నిబద్ధత ఎంతో ప్రశంసనీయమైనదని, ముందుముందు మరిన్ని ఉన్నతమైన పదవులను వారు అలంకరించాలని కోరుకుంటున్నట్లు శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి, ఎండి ఇర్ఫాన్, అట్టు తల్వార్, ఖుష్తార్ అహ్మద్, ఎస్.కె. ఎజాజ్, ఎం.ఏ. ముక్తార్ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం ద్వారా భూసమస్యలకు శాశ్వత పరిష్కారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి భూభారతి చట్టంపై ప్రతి అధికారి పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ భూభారతి (రికార్డ్ ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్)– 2025 చట్టంపై రెవెన్యూ అధికారులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భవిష్యత్‌లో భూ సంబంధిత సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టం తీసుకొచ్చిందని తెలిపారు. భూభారతి చట్టం ద్వారా ప్రజల భూసమస్యల పరిష్కారం సులభతరం అవుతుందన్నారు. ఈనెల 17 వ తేదీ నుంచి అధికారులంతా గ్రామాల్లో గ్రామ సదస్సులు ఏర్పాటు చేసి గ్రామస్థులకు, రైతులకు భూభారతి చట్టంలో పొందుపరిచిన అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న భూ సమస్యల వివరాలు సేకరించాలన్నారు. భూభారతి చట్టాన్ని సమర్థవంతంగా అమలుపరచాల్సిన బాధ్యత అధికారులందరిపై ఉందని, నూతన చట్టం ప్రకారం భూములకు భూదార్ కార్డులు మంజూరు చేసే వెసులుబాటు కల్పించారని తెలిపారు. భూ విషయాలకు సంబంధించి చిన్న చిన్న సవరణల ప్రక్రియ అత్యంత సులువుగా, వేగంగా పూర్తవుతుందని తెలిపారు. అనంతరం చట్టంలో పొందుపరిచిన అన్ని అంశాలను కూలంకశంగా సుదీర్ఘంగా అధికారులకు కలెక్టర్ వివరించారు. ఈ అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి లు, తహసీల్దార్లు, అధికారులు, పాల్గొన్నారు.

# ఫారెస్ట్ కన్జర్వేషన్ చట్టం ప్రకారమే భూబదలాయింపులు చేపట్టాలి. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లాలో అభివృద్ధి పనుల నిర్వహణలో అటవీ భూముల వినియోగానికి సంబంధించి ఫారెస్ట్ కన్జర్వేషన్ చట్టం మేరకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఫారెస్ట్ కన్జర్వేషన్ చట్టంపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ భూములపై చేపట్టే అభివృద్ధి పనులకు పరివేశ్ పోర్టల్ ద్వారా అనుమతులు పొందాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా స్థాయిలోనే మంజూరు చేసి, అభివృద్ధి కార్యక్రమాలు ఆపకుండా కొనసాగేలా చూడాలని అటవీ అధికారులకు సూచించారు. అటవీ భూముల్లో రోడ్లు, విద్యుత్ స్తంభాలు, ప్రాజెక్టులు, పంచాయతీ భవనాలు తదితర నిర్మాణాల కోసం తప్పనిసరిగా పరివేశ్ పోర్టల్‌లో దరఖాస్తు చేయాలని తెలిపారు. ఒకవేళ ప్రతిపాదిత ప్రాజెక్టు టైగర్ రిజర్వ్ జోన్‌లో ఉంటే కేంద్ర, రాష్ట్ర వైల్డ్ లైఫ్ అధికారుల అనుమతి కూడా తీసుకోవాల్సి ఉ ంటుందని వివరించారు. జిల్లాలో అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయడానికి అటవీ శాఖ రెవెన్యూ, విద్యుత్, ఇంజనీరింగ్ శాఖలతో సమన్వయంగా పని చేయాలన్నారు. అనంతరం పరివేశ్ పోర్టల్ గురించి అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఎఫ్ఓ నాగినిబాను, ఆర్డీఓలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖల అధికారులు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ (ముగ్గు వేసే ప్రక్రియ) ప్రక్రియను త్వరిత గతిన పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ ప్రక్రియపై సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఇప్పటి వరకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పూర్తి చేసిన మార్కింగ్ కు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ ప్రక్రియను త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. హౌసింగ్ శాఖ ఏఈ మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు మార్కింగ్ ప్రక్రియను దగ్గరుండి చేయించాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో గోవింద్, పిడి హౌసింగ్ రాజేశ్వర్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపిడివోలు, తదితరులు పాల్గొన్నారు.

# జొన్నల కొనుగోళ్లపై సీలింగ్


ఆదిలాబాద్, ఏప్రిల్ 14 :అమృత్ తెలంగాణ: ఆదిలాబాద్ జిల్లాలో రైతుల పరిస్థితి అధ్వానంగా ఉంది. పంటల కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తున్నది. దీంతో రైతులు నష్టపోవాల్సిన దుస్థితి నెలకున్నది. ఈ ఏడాది యాసంగిలో 79 వేల ఎకరాల్లో రైతులు జొన్న సాగు చేశారు. జిల్లాలో ఏటా యాసంగిలో శనగ పంట అధికంగా సాగవుతుంది. జొన్న సాగు లాభదాయకంగా ఉండడంతో ఈ ఏడాది శనగ కంటే జొన్న విస్తీర్ణం బాగా పెరిగిం ది. సాగు నీటి కొరత, ఇతర సమస్యలను ఎదురించి రైతు లు పంట తీశారు. యాసంగిలో రైతులు సాగు చేసిన జొన్న 14 లక్షల క్వింటాళ్ల వరకు విక్రయానికి వచ్చే అవకాశం ఉండడంతో అధికారులు కొనుగోళ్లకు ఏర్పాట్లు చేస్తున్నారు. మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్, జైనథ్, ఇచ్చోడ, బోథ్, ఇంద్రవెల్లి, నేరెడిగొండ, సిరికొండ, ఉట్నూర్‌లలో పంటను సేకరించాలని నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది జొన్న క్వింటాలుకు రూ.3,371 మద్దతు ధర ప్రకటించింది. మూడు రోజుల కింద బోథ్ మండలంలోని ధనోరలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

# కెల్విన్ క్లైయిన్ ఇన్నర్‌తో రెచ్చిపోయిన బ్యూటీ




కపూర్ గాళ్స్ అనగానే సోనమ్ కపూర్, జాన్వీ కపూర్, ఖుషీ కపూర్ అంటూ కొందరు గుర్తుకు వస్తారు కపూర్ గాళ్స్ అనగానే సోనమ్ కపూర్, జాన్వీ కపూర్, ఖుషీ కపూర్ అంటూ కొందరు గుర్తుకు వస్తారు. కానీ బాలీవుడ్ లో కపూర్‌ల కుటుంబంతో సంబంధం లేకుండానే మరో కపూర్ గాళ్ నటిగా రాణిస్తోంది. ఫ్యాషన్ అండ్ మోడలింగ్ ప్రపంచంలో తనదైన ముద్ర వేసిన ఈ బ్యూటీ భవిష్యత్ లో పెద్ద స్టార్ అవ్వాలని కలలు గంటోంది. ఇక ఆకాంక్ష సోషల్ మీడియా పోస్టులకు భారీ ఫాలోయింగ్ ఉంది. ఆకాంక్ష రంజన్ కపూర్ బాలీవుడ్ లో అప్ కమింగ్ స్టార్. గిల్టీ (2020) చిత్రంతో సినీ రంగ ప్రవేశం చేసిన ఈ బ్యూటీ ఆరంగేట్రమే ఫిల్మ్‌ఫేర్ %ఌ% అవార్డుల నామినేషన్‌ను అందుకుంది. నెట్‌ఫ్లిక్స్ సిరీస్ రే (2021)తో ఓటీటీ రంగంలోకి ప్రవేశించింది. ఆకాంక్ష తండ్రి శశి రంజన్ అనుష్క రంజన్ అనే అక్క ఉంది. తను కూడా నటి. జమ్నాబాయి నర్సీ స్కూల్ నుండి పాఠశాల విద్యను పూర్తి చేసిన తర్వాత, ఆకాన్షా విస్లింగ్ వుడ్స్ నుండి యాక్టింగ్ డిప్లొమాను అభ్యసించింది. .సింగిల్ గానా? ఆకాంక్ష కపూర్ తన కెరీర్‌ను 2019లో టెలివిజన్ ఫ్యాషన్ సిరీస్ డీకోడెడ్‌తో ప్రారంభించింది. ఆ తర్వాత 'తేరే దో నైనా' అనే మ్యూజిక్ వీడియోలో అపరశక్తి ఖురానాతో కలిసి కనిపించింది. 2020లో నెట్‌ఫ్లిక్స్ చిత్రం గిల్టీతో సినీ రంగ ప్రవేశం చేసింది. ఈ చిత్రంలో అత్యాచార బాధితురాలిగా కనిపించింది. ఆకాంక్ష నటనకు ఉత్తమ సహాయ నటి (మహిళ)గా నామినేషన్ దక్కించుకుంది. తర్వాత 2021 నెట్‌ఫ్లిక్స్ సిరీస్ రేతో తన వెబ్ ప్రపంచంలోకి ప్రవేశించింది. ఈ సిరీస్‌లో హర్షవర్ధన్ కపూర్ సరసన కనిపించింది. ఆమె తదుపరి సంగీత వీడియో 'హమ్ హి హమ్ దే'లో ఆషిమ్ గులాటీతో కలిసి కనిపించింది. ఆ తర్వాత రాజ్‌కుమార్ రావ్, రాధికా ఆప్టే మరియు హుమా ఖురేషీలతో కలిసి 'మోనికా, ఓ మై డార్లింగ్'లో కనిపించింది. ఆకాంక్ష నటించిన రెండవ చిత్రమిది. ఇది విమర్శకులు సినీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఆకాంక్ష నటిగా ఫైన్ అయింది. తనకంటూ ఓ ప్రత్యేక మార్గాన్ని ఏర్పరుచుకునేందుకు ఆకాంక్ష హార్డ్ వర్క్ చేస్తోంది. ప్రస్తుతం మాయా వన్ అనే చిత్రంలో నటిస్తోంది.

# మళ్లీ షూటింగ్ కు సిద్ధమవుతున్న మహేష్



ఆర్ఆర్ఆర్ తర్వాత దర్శకధీరుడు రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఎస్ఎస్ఎంబీ29 టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం దేశం మొత్తం ఎదురుచూస్తుంది. ఇప్పటికే ఈ ప్రాజెక్టుపై అంచనాలు తారా స్థాయిలో ఉండగా, ప్రపంచ వ్యాప్తంగా సంచలనాలు సృష్టించేలా రాజమౌళి దీన్ని తెరకెక్కిస్తున్నారు. కనీసం సినిమాను అనౌన్స్ కూడా చేయకుండానే ఎస్ఎస్ఎంబీ29ను మొదలుపెట్టి సెట్స్ పైకి తీసుకెళ్లి ఆల్రెడీ రెండు షెడ్యూల్స్ ను కూడా పూర్తి చేశారు రాజమౌళి. రెండు షెడ్యూల్స్ షూటింగ్ అయిపోయాక షూటింగ్ కు కాస్త గ్యాప్ ఇచ్చింది చిత్ర యూనిట్. ఈ గ్యాప్ లో ప్రియాంక చోప్రా మళ్లీ యూఎస్ వెళ్లగా రాజమౌళి తన డాక్యుమెంటరీ ఆర్ఆర్ఆర్: బిహైండ్ అండ్ బియాండ్ ప్రమోషన్స్ కోసం జపాన్ వెళ్లారు. ఇక హీరో మహేష్ బాబు తన ఫ్యామిలీతో కలిసి వెకేషన్ కోసం రోమ్ కు వెళ్లారు. వెకేషన్ కు వెళ్తూ ఎయిర్‌పోర్టులో మహేష్ తన పాస్‌పోర్ట్‌ను అక్కడున్న ఫోటోగ్రాఫర్లకు చూపించిన వీడియో నెటిజన్లను ఆకట్టుకోవడంతో పాటూ నెట్టింట వైరల్ కూడా అయింది. అయితే ఇప్పుడు మహేష్ తన వెకేషన్ ను ముగించేసుకుని తిరిగి హైదరాబాద్ చేరుకున్నారు. హైదరాబాద్ కు వచ్చిన మహేష్ ఇప్పుడు మళ్లీ రాజమౌళి తో కలిసి సెట్స్ లో జాయిన్ అవడానికి రెడీగా ఉన్నారు. త్వరలోనే ఎస్ఎస్ఎంబీ29కు సంబంధించిన నెక్ట్స్ షెడ్యూల్ మొదలయ్యే అవకాశాలు కూడా ఉన్నాయి. ఈ సినిమాకు విజయేంద్ర ప్రసాద్ కథను అందించగా, ఫారెస్ట్ అడ్వెంచర్ గా ఎస్ఎస్ఎంబీ29 రూపొందుతుంది. ప్రియాంక చోప్రా కీలక పాత్రలో నటిస్తున్న ఈ సినిమాలో పృథ్వీ రాజ్ సుకుమారన్ కూడా నటిస్తున్నారు. ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎం.ఎం కీరవాణి సంగీతం అందిస్తున్న ఎస్ఎస్ఎంబీ29ను దుర్గా ఆర్ట్స్ బ్యానర్ లో కె.ఎల్ నారాయణ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాను అనౌన్స్ చేస్తూ రాజమౌళి ప్రెస్ మీట్ నిర్వహిస్తారని ఫిల్మ్ నగర్ లో వార్తలు వినిపిస్తున్నాయి.


# బుట్టబొమ్మ ఆన్ సెట్స్ కి సోలోగా..సింగిల్ గానా?



చివరికి ఎలాగూ ఉన్న పరిచయాలతో మళ్లీ టాలీవుడ్ ఛాన్సులు ఒడిసిపట్టు కుంటు న్నట్లు కనిపించింది. టాలీవుడ్ నుంచి బాలీవుడ్ కి వెళ్లిన తర్వాత పూజాహెగ్డే ఎలాంటి పరిస్థితుల్లోకి వెళ్లిందో తెలిసిందే. తెలుగు అవకాశాలు కాదని మరి హిందీకి వెళ్లడంతో అక్కడ సీన్ ఒక్కసారిగా రివర్స్ అయింది. అవకాశాలు ఇచ్చినట్లే ఇచ్చి చేతిలో ఛాన్సులు లాక్కున్నట్లు కనిపించింది. వచ్చిన అవకాశాల్లో నటించిన అవి బాక్సాఫీస్ వద్ద నిరుత్సాన్నే మిగిల్చాయి. దీంతో చేతిలో కొత్త అవకాశాలు లేక..తెలుగు ఛాన్సులు రాక ఇబ్బంది పడింది. చివరికి ఎలాగూ ఉన్న పరిచయాలతో మళ్లీ టాలీవుడ్ ఛాన్సులు ఒడిసిపట్టు కుంటు న్నట్లు కనిపించింది. కానీ దురదృష్టం వెంటాడుతుంటే చేసేదేముంటుంది? కమిట్ అయిన ప్రాజెక్ట్ అర్ధంతరంగా ఆగిపోవ డంతో మళ్లీ డైలమాలో పడాల్సిన పరిస్థితి కనిపించింది. సరిగ్గా ఇదే సమయంలో హిందీలో అయితే ఈ అవకాశం కూడా ఎంతవరకూ నిజమో అన్న సందేహం సైతం తనలో తనకి కలిగింది. ఉంటుందా? ఊడుతుందా? అన్నది సెట్స్ కి వెళ్లేవరకూ నమ్మకం పెట్టుకున్నట్లు కనిపించన పరిస్థితి. తాజాగా తన సంతోషాన్నంతటిని సోషల్ మీడియా లో షేర్ చేసుకోవడంతో ఛాన్స్ నిజమే అని ఖరారైంది. సినిమా షూట్ లో పాల్గొన్నట్లు అమ్మడు రివీల్ చేసింది. రెండు రోజులుగా సెట్స్ కి వెళ్తున్న ట్లు తెలిపింది. దీంతో ఈ సినిమాలో తానే హీరోయిన్ అని మరోసారి కన్ఫమ్ చేసుకుంది. వచ్చిన అవకా శాలు చేజారిపోతే ఎలా ఉంటుందో? అమ్మడికి ఇప్పుడు బాగానే అర్ధమైంది. షూటింగ్ లో జాయిన్ అయ్యాను? అన్న విషయాన్ని పూజాహెగ్డే కెరీర్ లో ఇంత వరకూ ఏ సినిమా విషయంలో చెప్పలేదు.




# పవన్ హీరోయిన్‌ని ఇలా ఎప్పుడూ చూడలేదు!



'కహోనా ప్యార్ హై'తో దేశవ్యాప్తంగా భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న అమీషా పటేల్ ఆ తర్వాత 'బద్రి' సినిమాతో టాలీవుడ్ కి పరిచయమైంది 'కహోనా ప్యార్ హై'తో దేశవ్యాప్తంగా భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న అమీషా పటేల్ ఆ తర్వాత 'బద్రి' సినిమాతో టాలీవుడ్ కి పరిచయమైంది. హృతిక్ సరసన బాలీవుడ్ లో, పవన్ కల్యాణ్ సరసన టాలీవుడ్ లో పరిచయమైంది. అటుపై తెలుగులో పలువురు అగ్ర హీరోల సరసన నటించింది ఈ బ్యూటీ. పవన్ కల్యాణ్, మహేష్, బాలకృష్ణ లాంటి టాప్ స్టార్ల సరసన నటించింది. కానీ దురదృష్టవశాత్తూ ఇక్కడ ఆశించిన స్థాయికి ఎదగలేదు. అటుపై బాలీవుడ్ లో వరుస చిత్రాలతో బిజీ అయింది. అక్కడ అగ్ర హీరోల సరసన అమీషా నటించింది. కెరీర్ ఆద్యంతం తనదైన అందం, హొయలుతో ఉర్రూతలూగించిన అమీషా పటేల్ కి ఇటీవల ఏజ్ సమస్యలు ఎక్కువయ్యాయి. వయసు పెరుగుతుంటే పోటీ ప్రపంచంలో అమీషాకు అవకాశాలు తగ్గిపోయాయి. దీంతో ఈ బ్యూటీ సోషల్ మీడియాల్లో గేమ్ ఛేంజర్ గా మారేందుకు తనవంతు ప్రయత్నాలను విడిచిపెట్టడం లేదు. పదే పదే బోల్డ్ ఫోటోషూట్లతో విరుచుకుపడుతోంది. తాజాగా అమీషా షేర్ చేసిన ఫోటోషూట్ దీనికి సింబాలిక్ అంటూ నెటిజనులు కామెంట్లు చేస్తున్నారు. బుట్టబొమ్మ ఆన్ సెట్స్ కి సోలోగా..సింగిల్ గానా? ఇటీవలే గదర్ 2తో భారీ బ్లాక్ బస్టర్ అందుకున్న అమీషా నిరంతరం తన సోషల్ హ్యాండిల్‌లో బోల్డ్ ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com